ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో ఆది శ్రీనివాస్



**ప్రజా పక్షం/వేములవాడ :** వేములవాడ అర్బన్ మండలం ఆరెపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, స్థానిక మాజీ సర్పంచ్ నవీన రాజు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కష్టాలు తీరేదెప్పుడో?

* యూరియా కొరత..
రైతుల కలత
* కృత్రిమ కొరత సృష్టిస్తున్న
వ్యాపారస్తులు
* నామమాత్రంగా తనిఖీలు చేస్తున్న
వ్యవసాయ శాఖ అధికారులు




**ప్రజాపక్షం /గొల్లపల్లి :** సబ్సిడీపై సొసైటీల ద్వారా వచ్చే యూరియాను రైతులకు ఆరకొరగా ఇస్తూ సరి పుచ్చుతున్నారు .అవి ఎటు సరిపోక పంటలకు యూరియాను చల్లలేక పోతున్నారు . యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సమాచారంతో బుధవారం రోజు రైతులు యూరియా కోసం పెద్ద సంఖ్యలో బారులు తీరారు .కానీ సొసైటీకి ఒక లోడు బస్తాలు మాత్రమే రావడంతో,ఒక్కొక్కరికి నాలుగు సంచులు ఇవ్వడంతో గంటలోనే యూరియా అయిపోవడంతో చాలామంది రైతులు నిరాశ చెందారు . యాసంగి సీజన్ లో వరి ,మొక్కజొన్న అధికంగా సాగు చేయడంతో ప్రస్తుతం వీటికి యూరియా వేయాల్సి ఉండడంతో డిమాండ్ బాగా పెరిగిపోయింది .ఇప్పటికైనా ,మండల కేంద్రంలో ప్రభుత్వం ,ఉన్నతాధికారులు యూరియా కొరత లేకుండా చూసి రైతులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు .

యూరియా బ్లాక్ దందా ...! మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని ఫర్టిలైజర్ యజమానులు యూరియాను బ్లాక్ లో అధిక ధరలకు అమ్ముతూ రైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారు .ప్రభుత్వం సబ్సిడీ పోను ఒక యూరియా బస్తాకు 275 రూపాయలకు అమ్మాల్సిన వ్యాపారస్తులు అధికంగా 300 నుండి 320 వరకు, అమ్మడం తో పాటు కొన్ని దుకాణదారులు రెండు యూరియా బస్తాలు కొంటే బయో ఫర్టిలైజర్ ,జింకు పంట గోళీలు కొనాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు . లేకపోతే యూరియా లేదు అంటూ రైతులను వెళ్లగొడుతున్నారు .దీంతో రైతు చేసేది ఏమీ లేక యూరియా బస్తాతో పాటు ఏదో ఒకటి కొనాల్సి వస్తుందని ఆర్థికంగా నష్ట పోతున్నామని రైతులు పేర్కొంటున్నారు .మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో అధికంగా ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని వర్గాల రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు .ప్రస్తుత ఈ సీజన్ లో మొక్కజొన్న,వరి రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉన్నటువంటి ఫర్టిలైజర్ ,ఫెర్టిసైడ్స్ సంబంధిత షాపుల యజమానులు యూరియా కొరత సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముకుంటూ ,ఒక్కొక్క యూరియా బస్తాలపై 30 నుండి 50 రూపాయలు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు .ఈ అధిక ధరలకు అమ్ముతున్న విషయం తెలిసిన మండల వ్యవసాయ శాఖ అధికారులు నామమాత్రంగా షాపులపై తనిఖీలు చేసుకొని తమకు రావలసిన చేతివాటాన్ని తీసుకుంటూ షాపు యజమానులకు ప్రోత్సహిస్తున్నారు .అలాగే నామమాత్రపు తనిఖీలతో రసీదుల ఉంటేనే అమ్మాలని చెబుతూ దాటవేస్తున్నారు . ఇప్పటికైనా సంబంధిత అధికారులు మండల కేంద్రంలోని దుకాణాలు తో పాటు గ్రామాల్లోని దుకాణాలలో యూరియా అధిక ధరలకు అమ్ముతున్న దుకాణాలపై తనిఖీలు చేపట్టి వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండలంలోని రైతులను ఆదుకోవాలని పేర్కొంటున్నారు.

## 'హిందువుల ఐక్యతే' ఛత్రపతి శివాజీ జీవిత సందేశం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:**హిందువుల ఐక్యతే ఛత్రపతి శివాజీ జీవిత సందేశమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. హిందూ రాజ్యస్థాపన కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం జీవితాంతం పాటుపడిన మహనీయుడు శివాజీ అని కొనియాడారు. ఛత్రపతి శివాజీ జయంతి సంధర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బుధవారం కరీంనగర్‌లోని తన కార్యాలయంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డితో కలిసి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ జీవితం నుంచి స్ఫూర్తి పొందాల్సిన ప్రధాన అంశం హిందూ ఐక్యత అని పేర్కొన్నారు. హిందువులంతా సంఘటితంగా లేకపోతే ఎలాంటి ప్రమాదాలు వస్తాయనేది ఆ రోజే శివాజీ చెప్పారని గుర్తు చేశారు. హిందూ సమాజాన్ని విచ్చిన్నం చేసే కుట్రలు ఆ నాటి నుంచి ఈనాటి దాకా జరుగుతూనే ఉన్నాయన్నారు. శివాజీ మహారాజ్ చరిత్ర అందరి రాజవంశీయుల్లాగే వారసత్వంతో సింహాసనంపై కూర్చోలేదని, మొఘల్స్ చక్రవర్తులు ఆనాడు మత దురహంకారంతో భరతమాత, హిందూ ధర్మంపై దాడులు చేస్తుంటే ఎదురించిన వీరుడు శివాజీ అని కొనియాడారు. హిందూ ధర్మరక్షణ కోసం తన చివరి శ్వాస వరకు పోరాడారన్నారు. తన 17వ ఏటనే యుద్ధ భూమిలో అడుగుపెట్టి శత్రువులను చీల్చి చెండాడిన యోధుడన్నారు. ఔరంగజేబుకు చుక్కలు చూపించి హిందూ రాజ్యాన్ని స్థాపించిన మహనీయుడన్నారు. హిందువులంతా ఐక్యంగా ఉండడమే శివాజీ మహారాజ్‌కు నిజమైన నివాళి అన్నారు.

**జబ్బాపూర్ ఘటనపై బండి సంజయ్ దిగ్భ్రాంతి**

వర్గల్ మండలం జబ్బాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి సంధర్భంగా జెండా ఎగురవేస్తుండగా అనుకోకుండా కరెంటు వైర్లకు తాకి నిప్పు రవ్వలు చెలరేగడంతో ప్రశాంత్ అనే యువకుడు మరణించడం పట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను కోరారు.

## ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### కలెక్టర్ సత్యప్రసాద్



**ప్రజాపక్షం/ధర్మపురి:**అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట, ఆరెపల్లి గ్రామ శివారులోని గోదావరి నది ఇసుక రీచ్‌లను బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా దమ్మన్నపేట గోదావరి నది తీర ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరపడాన్ని గుర్తించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న 4ట్రాక్టర్లను స్వయంగా పట్టుకుని కేసులు నమోదు చేయాల్సిందిగా పోలీస్ అధికారులను ఆదేశించారు. నదీ తీరంలో ఇసుకను ఎక్కడికి తరలిస్తున్నారని ప్రశ్నించారు. ప్రత్యేక బృందాలతో ఇసుక రీచ్‌ల వద్ద రాత్రివేళల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని, బ్లాక్ మార్కెట్ అరికట్టి పేదల నిర్మాణాలకు ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ మైనింగ్ పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఎస్పీల వెంట సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్సై ఉదయ్ కుమార్, తహశీల్దార్ కృష్ణ చైతన్య మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపే లక్ష్యం

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి రాష్ట్ర నాయకురాలు భోగ శ్రావణి అన్నారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుకున్న ప్రతి వ్యక్తి తన అమూల్యమైన ఓటును బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి కి వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలు తీర్చేందుకు ముందుంటారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెవైఎం జిల్లా ఉపాధ్యాక్షుడు బైన ప్రశాంత్, మండల శాఖ అధ్యక్షుడు నాగరాజు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ నరేందర్ రెడ్డికే మొదటి ప్రాధాన్యత ఓటు

**ప్రజాపక్షం/వేములవాడ :** వేములవాడ పట్టణంలోని తిప్పాపురం సుభాష్ నగర్ 7, 8 వ వార్డు లో ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా అల్ఫోర్స్ వుట్నూరు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్సీ ఓటర్లను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాగుల విష్ణు ప్రసాద్, హైమద్ భాషా, అక్కనపెల్లి నరేష్, నరాల దేవరాజ్, ఇర్ఫాన్, అతహు మామిడాలబొడ్డు లక్ష్మ ణ్,పాల్గొన్నారు

## వేతనాల పెంపుపై ఒసిపి కాంట్రాక్టు కార్మికుల సంబరాలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఒప్పందం ప్రకారం తమకు వేతనాలు పెంచాలని కోరుతూ గోదావరిఖనిలోని సింగరేణి ఒసిపి 5 ప్రాజెక్టులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత నాలుగు రోజులుగా విధులు బహిష్కరించి సమ్మె చేస్తున్న విషయం విదితమే. రెండేళ్ల క్రితం ప్రాజెక్టులో ఒబీ పనులు నిర్వహిస్తున్న పీసీ పటేల్, ఆర్వీఆర్, వీ9.
సీ5 హెచ్‌డీ కంపెనీలతో వేతనాలు పెంచేందుకు కాంట్రాక్టు కార్మికులు ఒప్పందం చేసుకున్నారు. అయితే ఒప్పందం ప్రకారం వేతనాలు చెల్లించకపోవడంతో వారంతా సమ్మెకు దిగారు. ఎట్టకేలకూ బుధవారం రాత్రి సింగరేణి ఆర్జీ1, ఆర్జీ2 జీఎంలు డి.లలిత్‌కుమార్, బండి వెంకటయ్య, కంపెనీల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులతో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చర్చలు జరిపి వేతనాలు పెంచేందుకు అంగీకరించేలా చేశారు. దీంతో డ్రైవర్‌కు బేసిక్‌పై రూ.2,800, హెల్పర్‌కు బేసిక్‌పై రూ.1,680 లు వేతనం, మిగతా కార్మికులకు వారి బేసిక్ నిష్పత్తి ప్రకారం వేతనాలు పెంచేందుకు అంగీకరించడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో‘ జూడో’ క్రీడాభివృద్ధికి విశేష కృషి



**ప్రజాపక్షం/కరీంనగర్:**తెలంగాణవ్యాప్తంగా జూడో క్రీడకు విశేష ఆదరణ తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ జూడో సంఘం చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో తెలంగాణ జూడో సంఘం కార్యవర్గ సమావేశంతో పాటు నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ సమావేశానికి ఆయన హాజరు కాగా నూతన కార్యవర్గానికి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జూడో క్రీడాకారులకు కొదువ లేదని, భవిష్యత్తులో ఒలంపిక్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. 2025 2029 సంవత్సరాలకు గాను తెలంగాణ జూడో సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. ఎన్నికల అధికారిగా ఎన్.పరమేశ్వర్ వ్యవహరించగా జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పరిశీలకులుగా జాయ్ వర్గీస్ కె, తెలంగాణ ఒలంపిక్ సంఘం నుంచి పి.మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర క్రీడాప్రాధికారిక సంస్థ నుంచి వి.శ్రీనివాస్‌లు హాజరయ్యారు. తెలంగాణ జూడో సంఘం అధ్యక్షుడిగా వరంగల్ జిల్లాకు చెందిన బండ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కదారి అనంతరెడ్డి (కరీంనగర్), పబ్బతి బాలరాజు (యాదాద్రి భువనగిరి), బాదినేని రాజేందర్‌రెడ్డి (జగిత్యాల), మాటేటి సంజీవ్ కుమార్ (పెద్దపల్లి), సంయుక్త కార్యదర్శులుగా రాయిరెడ్డి శంకర్‌రెడ్డి (సిద్దిపేట), సిలివేరి మహేందర్ (పెద్దపల్లి), తిప్పారపు సత్యనారాయణ (రాజన్న సిరిసిల్ల), చందనగిరి నాగరాజు (వరంగల్), కోశాధికారిగా రాయిరెడ్డి మహేందర్ రెడ్డి (సిద్దిపేట), కార్యవర్గ సభ్యులుగా ఎ.సాయిచరణ్ (ఆదిలాబాద్), వై. సాయికిరణ్ (నిర్మల్), కె.తిరుపతి గౌడ్ (రాజన్న సిరిసిల్ల), కె.రాకేష్ (ఆసిఫాబాద్), ఎ.రమేష్ రెడ్డి (మంచిర్యాల), ఎం.శ్రీనివాస్ (జగిత్యాల)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన కార్యవర్గాన్ని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, జూడో సంఘం చైర్మన్ బండ ప్రకాష్ శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూడో సంఘం కోశాధికారి ఆర్.మహేందర్ రెడ్డితో పాటు వివిధ జిల్లాల నుంచి హాజరైన అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు గోపా రాజన్న సంపూర్ణ మద్దతు



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**నిరుద్యోగులకు విద్యార్థులకు బలహీనవర్గాల ప్రజలకు ఉచిత సేవలు అందిస్తూ వారి హక్కుల కొరకు పోరాటం చేస్తున్న ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు రాజన సిరిసిల్ల జిల్లా గౌడ్ అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్( గోపా) పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని గోపా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యాక్షులు తీగల మల్లిఖార్జున్ గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌లో సమావేశం నిర్వహించి ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా గోపా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్రిపల్లి చక్రవర్తి గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. నిరుద్యోగుల కోసం 19 సంవత్సరాల ఉద్యోగ జీవితాన్ని తృణప్రాయంగా వదిలిన ఘనత ప్రసన్న హరికృష్ణది అన్నారు. విన్నర్స్ పబ్లికేషన్ ద్వారా 30వేల మంది నిరుద్యోగులకు గ్రూప్ వన్, టూ, త్రీ, ఫోర్, ఎస్సై, కానిస్టేబుల్, జూనియర్ లెక్చరర్స్‌గా తీర్చి దిద్దిన ఘనత ఆయనదని కొనియాడారు. ప్రసన్న హరికృష్ణకు సీరియల్ నెంబర్ 3పై మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి శాసన మండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోపా రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ సలహాదారు గుగ్గిల్ల జగన్ గౌడ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, దూలం అంజయ్య గౌడ్, విక్కుర్తి ముత్తయ్య గౌడ్, తీగల నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ



**ప్రజాపక్షం/తిమ్మాపూర్:**జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా యూనియన్ ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్ ఆద్వర్యంలో తిమ్మాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, సభ్యులతో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) 2025 సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, సీనియర్ రిపోర్టర్లు నల్ల వెంకటేష్, కోరెపు అనిల్, లంక స్వామి, బొమ్మిడి విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, డిసిసి కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ ఎంపిపి ఒగ్గ దామోదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశిక్ పాషా లున్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ నూతన కార్మిక సంఘం ఏర్పాటు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** పెద్దపల్లి జిల్లా రామగుండంలోని ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారం కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం గోదావరిఖనిలో 250 మంది కార్మికులతో జరిగిన సమావేశంలో సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అధ్యక్షుడిగా నెలకంటి రాములను కార్మికులు ఎన్నుకున్నారు. పూర్తిస్థాయి కార్యవర్గం కమిటీని త్వరలో ప్రకటించనున్నట్లు అధ్యక్షుడు రాము తెలిపారు. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కలపల్లి మాజీ సర్పంచి చిట్టబోయిన రాజ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కందుల సతీష్, కాంగ్రెస్ నాయకులు బూర్ల శ్రీను, కన్నూరి శంకర్, దబ్బెట మల్లేష్, ఎరుకల అంజి, రమేష్‌రెడ్డి, ధాతు శ్రీను, దూస రాజేష్, జనగామ శ్రీనాథ్, డి.సందీప్, పన్నాల శ్రీను, మట్టపల్లి సంజీవ్, పెంచాల తరుణ్, కార్మికులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న ‘ఆది’



**ప్రజాపక్షం /చందుర్తి :**మండలం లోని మూడపెల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం మండలంలోని సనుగుల గ్రామంలో రేణుక ఎల్లమ్మ సిద్దోగం లో పాల్గొన్నారు.కాంగ్రెస్ శ్రేణులు ఆయన వెంట ఉన్నారు.

## జగ్జీవన్ రామ్ విగ్రహానికి మెట్లు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**ద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ వద్ద శాశ్వతంగా ఉండేలా మెట్లు ఏర్పాటు చేయాలని మహనీయుల ఆశయ సాధన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం అధికారులను కోరారు. ఈమేరకు బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం అందజేశారు. విగ్రహాన్ని ఏర్పాటు చేసి మెట్ల నిర్మాణం చేయకపోవడం వల్ల జయంతి, వర్ధంతి వేడుకలు నిర్వహణ సందర్భంగా పూలమాలలు వేయడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు. తక్షణమే దృష్టి సారించింది మెట్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట కండె కరుణాకర్ పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో అధికారిని కలవకుండా అడ్డుకుంటున్న అటెండర్లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేతకానిల జోలికొస్తే ఖబద్దార్

**ప్రజాపక్షం/ధర్మపురి :**నేతకానీల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పెద్దపల్లి మాజీ ఎంపి దుర్గం వెంకటేష్ నేతను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ విమర్శించడం తగదని, నేతకానీల మధ్య చిచ్చుపెట్టేలా తమ జాతి లోని కొందరిని ఉసిగొల్పే ప్రయత్నాలు చేస్తున్న వివేక్‌ను వెంటనే చీప్ ట్రిక్కులు మానుకోవాలని నేతకానీ మహర్ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం రవీందర్‌నేత హెచ్చరించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కుల గణన జరిపి ఎస్సీ వర్గీకరణ జరపబోతున్న తరుణంలో జనాభా దామాషా ప్రకారం మూడో స్థానంలో ఉన్న నేతకానీలకు వర్గీకరణలో ప్రత్యేక గ్రూప్ ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నాలు వివేక్ జరపడాన్ని రవీందర్ అక్షేపించారు. అట్టి ప్రయత్నాలు మానుకుని నేతకానీ కులస్తులకు ప్రత్యేక గ్రూపును కేటాయించాలని వివేక్ మీడియా ముందు ప్రకటించి చిత్తశుద్ధి చాటుకోవాలని, దుర్గం రవీందర్ నేత పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యాక్షులు పిప్పల గంగాధర్, ధర్మపురి ఇంచార్జీ శ్రీనివాస్, మల్లేష్(ధర్మారం), కేశవయ్య(ఎండపల్లి), సత్యనారాయణ(వెల్గటూర్) తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా ప్యాకెట్ల పట్టివేత..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :**నాటుసార తాయరు చేసినా గుడుంబా అమ్మినా చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. హెచ్చరించారు.బుధవారం సిరిసిల్లా టాస్క్‌ఫోర్స్ సీఐ సదన్‌కుమార్ అద్వర్యంలో ఎల్లారెడ్డిపేటలో ఆకస్మిక దాడులు వేర్వేరుగా నిర్వహించగా నారయణపూర్ గ్రామంలో అనరాసి నర్సింహులు వద్ద పదకొండు,రమమ్మవద్ద పద్నాలుగు ప్యాకెట్లు దొరకగా పట్టుకుని సీసీఎస్ పోలీసుల బృందం స్వాదీనం చేసుకున్నారు. విషయం పై ప్రజాపక్షం వివరణ కోరగా మీడియాతో సమాచారం వెల్లడించారు.ఈ దాడుల్లో సీసీఎస్ పోలీసుల బృందం పాల్గొన్నారన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

ప్రజాపక్షం/గంగాధర:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సి.అంజిరెడ్డి గెలుపు కోసం బుధవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్, బిజెపి జిల్లా నాయకుడు మోతె శ్రీహరి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు, దళిత మోర్చా మండలాధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, నాయకులు ఆదిపల్లి పృథ్వి గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సుంకరి అనిల్ కుమార్, బూత్ అధ్యక్షుడు ముదాం అనిల్ కుమార్, మల్లేశంలు పాల్గొన్నారు.

## హలీం స్టాల్స్ ఏర్పాటుకు అనుమతి

ప్రజాపక్షం/కరీంనగర్:నగరంలోని ముకరంపుర గ్రాండ్ హోటల్ ఎదురుగా ఉన్న మల్టీపర్పస్ పార్కు ఆవరణతో పాటు పలు ప్రాంతాల్లో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని హలీం స్టాల్స్ ఏర్పాటు కోసం వ్యాపారుల సౌకర్యార్థం అనుమతి ఇప్పించాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్, సిపిలకు ఎంఐఎం జాయింట్ సెక్రటరీ హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్ విజ్ఞప్తి చేశారు. వ్యాపారులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటిస్తూ హలీం స్టాళ్లను ఏర్పాటు చేసుకుని అధికారులకు సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ సూచనలను, ట్రాఫిక్ నియమాలను పాటిస్తారని పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా రాత్రి వేళల్లో టీ స్టాళ్లకు, హోటళ్లకు, ఐస్ క్రీం పార్లర్లకు, కిరాణం షాపులకు, మిల్క్ హౌజ్‌లు తెరిచి ఉండేలా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ

ప్రజాపక్షం/తిమ్మాపూర్:జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ ఎండి కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జిల్లా యూనియన్ ఈసీ మెంబర్ సిరిసిల్ల అనిల్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బత్తుల రాకేష్, సభ్యులతో కలిసి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు) 2025 సంవత్సర డైరీని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొట్టు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నాగెల్లి ఆంజనేయులు, సీనియర్ రిపోర్టర్లు నల్ల వెంకటేష్, కోరెపు అనిల్, లంక స్వామి, బొమ్మిడి విజయ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, డిసిసి కార్యాలయ ఇంచార్జి గోపు మల్లారెడ్డి, బెజ్జంకి మాజీ ఎంపిపి ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆశిక్ పాషా తదితరులున్నారు.

# సామాజిక న్యాయమే ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి గెలుపు



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి (వివిఎన్ఆర్) గెలుపు సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తికి విజయమని టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ అన్నారు. కరీంనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సువర్ణాక్షరాలతో మేమెంతో మాకంత అనే 'కులగణన' కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఆచరణలోకి తెచ్చి ముస్లిం రిజర్వేషన్‌కు చట్టబద్ధత తీసుకొచ్చిందన్నారు. 29 రాష్ట్రాల్లో చారిత్రాత్మక ఘనత సాధించిందని తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం గత ఎన్నికల్లో నిరుద్యోగులు, యువత, విద్యార్థులతో కలిసి 90 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర చేపట్టగా అన్ని వర్గాల ప్రజలు స్వాగతించి జేజేలు కొట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను పూర్తిగా ప్రక్షాళన చేయడం జరిగిందన్నారు. 11 వేల పైచిలుకు డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. లీకేజీ, ప్యాకేజీల కమిషన్‌ను తీసివేసి కొత్త కమిటీ వేయడం జరిగిందన్నారు. త్వరలో గ్రూప్స్ ఫలితాలు వెలువడనున్నాయని, ఇది నిరుద్యోగుల, ఉద్యోగుల ప్రజాస్వామ్య ప్రభుత్వమని పేర్కొన్నారు. తెలంగాణలో సామాజిక స్వేచ్ఛ స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. తెలంగాణ పోరాట లక్ష్యాన్ని, అమరవీరుల ఆకాంక్షలను ఆయన విస్మరించారన్నారు. టీఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా తెలంగాణ కన్నతల్లినే మార్చారన్నారు. నిరుద్యోగులు, మేధావులు, పట్టభద్రులు, ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయన వెంట శ్రీకృష్ణ, అజీజ్ తదితరులున్నారు.

# ఎమ్మెల్సీగా ఆల్ఫోర్స్ నరేందర్‌రెడికే మద్దతు



ప్రజాపక్షం/సైదాపూర్:పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికే మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని సైదాపూర్ మండల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం సైదాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ హాజరై మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని సైదాపూర్ మండల పట్టభద్రులందరూ ఏకం కావాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఇతర పార్టీ నాయకులు ఓట్ల కోసం కాంగ్రెస్ అభ్యర్థిపై దుష్ప్రచారం చేస్తున్నారని, వాటన్నింటిని తిప్పి కొట్టి కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేందుకు కృషి చేయాలన్నారు. సోషల్ మీడియా వారియర్స్ అప్రమత్తంగా ఉండాలని కోరారు. అనంతరం వివిధ గ్రామ శాఖ అధ్యక్షులకు ఓటరు జాబితా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాకల రాజు, హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోనగిరి అనిల్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొడిగె చంద్రమౌళి, గడ్డం శేఖర్, మండల ఇంచార్జి ముక్కెర శ్రీనివాస్, ఆంజనేయులు, ఇల్లందుల సాయి గౌడ్, కలిస్ తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి శరత్ కుమార్, మేదరి శ్రీరాఘున్, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు సాయికిరణ్, కొంపల్లి అనిల్ రెడ్డి, సురేష్, మొలుగూరి వంశీ, అరవింద్, ఎన్ఎస్‌యుఐ మండల ఉపాధ్యక్షులు తలారి రోషన్, కార్యకర్తలున్నారు.

## సాగు, తాగునీటి సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌కు రైతుల వినతి



ప్రజాపక్షం/కొత్తపల్లి:వేసవి కాలం ఆరంభం కావడంతో గ్రామాల్లో నీటి ఎద్దడి మొదలయ్యిందని, నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కరీంనగర్ రూరల్ మండలంలోని ఇరుకుల్ల, మొగ్గుంపూర్, నల్లగుంటపల్లి, మందులపల్లి రైతులు, నాయకులు బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామాల పరిధిలో ఉన్న గుండివాగు ఎండిపోయి సాగు, తాగునీరు లేక గ్రామాల ప్రజలకు కరువు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పంట పొలాలకు సాగునీరు లేక సుమారు 50 ఎకరాలు ఎండిపోయాయన్నారు. మరో వారం రోజుల్లోగా నీరు అందని పక్షంలో పంట పొలాలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి దాపురించిందన్నారు. గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ మత్తడి నుంచి గుండి వాగు ద్వారా నీరు ఇప్పించి పంట పొలాలను, గ్రామ ప్రజల దాహార్తి తీర్చగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మంద తిరుపతి, అశోక్, నర్సయ్య, సంపత్, బుచ్చయ్య, లచ్చయ్య, కొమురయ్య, రాజయ్య, రమేష్, రాజేశం, భూమయ్య, లచ్చయ్య తదితరులున్నారు.

# జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:జిల్లా స్థాయి ఆధార్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం జరిగింది. యుఐడిఏఐ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ చైతన్యరెడ్డి వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి నమోదు పూర్తయిన ఆధార్ గణాంకాలను తెలిపారు. 5 నుంచి 15 సంవత్సరాల లోపు వారికి సంబంధించి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన వారి ఆధార్ నమోదుకు సంబంధించి తహసీల్దార్ల లాగిన్‌లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. పాఠశాల విద్య చదువుతున్న వారి ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేషన్ కోసం పాఠశాలల్లో క్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ అనాథ శరణాలయాల్లో పెరుగుతున్న వారికి ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌లో వచ్చే సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ డైరెక్టర్‌ను కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా వైద్యాధికారి, డిఇఒ, లీడ్ బ్యాంకు మేనేజర్, ఈ జిల్లా మేనేజర్ పాల్గొన్నారు.

# భారీ మెజార్టీతో నరేందర్‌రెడ్డిని ఎంఎల్‌సిగా గెలిపించుకుందాం...

ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్



ప్రజాపక్షం/వెల్గటూర్: పట్టభద్రులు ఓట్లు వేసి భారీ మెజార్టీ వచ్చే విధంగా ఓటు వేసి డాక్టర్ వి.నరేందర్‌రెడ్డిని గెలిపించుకుందామని ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో వివిఎస్ ఆర్ గార్డెన్‌లో పట్టభద్రుల నాయకులు, కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విప్ లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యి మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ కలిసికట్టుగా కృషి చేసి అధిక మెజార్టీతో నరేందర్‌రెడ్డి గెలిచే విధంగా మండల స్థాయిలో ఉన్నటువంటి ప్రతి గ్రామ గ్రామానికి వెళ్లి ప్రచారం లో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొని నరేందర్‌రెడ్డిని గెలిపిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు యూత్ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు

## ప్రాచీన ఆటలకు ప్రథమ బహుమతి

ప్రజాపక్షం/కోరుట్ల; జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రాచీన సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించి, చిత్రాల ద్వారా భారతీయ క్రీడా మంత్రిత్వ శాఖకు ఇండియన్ నాలెడ్జ్ సిస్టం న్యూఢిల్లీకి పంపించడం జరిగింది. భారతీయ ప్రాచీన మరుగున పడిన ఆటలు కబడ్డీ, ఖోఖో, గిల్లిదండ, చదరంగం, లిగోర్, కైలాసం, పులి మేక, స చార్ పల్లి ఆటలను 6, 7 తరగతి విద్యార్థులు ఆడడం జరిగింది. స్వదేశీ ఆటలను ప్రోత్సాహించుటకు భారతీయ విద్యా మంత్రిత్వ శాఖ వారు పీఎం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కోరుట్లను ప్రథమ బహుమతి ప్రకటించింది. 14 మంది పిల్లలక్రీడా బహుమతులను న్యూఢిల్లీ నుండి పోస్టు ద్వారా పంపించారు. గెలుపొందిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులు సిహెచ్, కృష్ణమోహన్ అభినందనలు తెలిపారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం

ప్రజాపక్షం/గంగాధర:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి సి.అంజిరెడ్డి గెలుపు కోసం బుధవారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరక శ్రావణ్ కుమార్, మాజీ మండల అధ్యక్షుడు కోల అశోక్, బిజెపి జిల్లా నాయకుడు మోతె శ్రీహరి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు వొడ్నాల రాజు, దళిత మోర్చా మండలాధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, నాయకులు ఆదిపల్లి పృథ్వి గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సుంకరి అనిల్‌కుమార్, బూత్ అధ్యక్షుడు ముదాం అనిల్‌కుమార్, నరుకుల్ల మల్లేశంలు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పాట్లు
## కృత్రిమ కొరత సృష్టించి ఇబ్బందులు

ప్రజాపక్షం/వీణవంక:వీణవంక మండలంలో యూరియా కోసం రైతులు నానా పాట్లు పడుతున్నారు. ప్రస్తుతం రబీ సాగుకు అవసరమయ్యే యూరియా సరిపడా అందుబాటులో లేకపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిమాండ్ మేరకు యూరియా సరఫరా కాకపోవడంతో ఫెర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని రైతులు వాపోతున్నారు. బుధవారం వీణవంక మండల కేంద్రంలోని శివసాయి కిరాణం అండ్ ఫెర్టిలైజర్ షాపులో యూరియా వచ్చిందన్న సమాచారంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సదరు దుకాణ యజమాని యూరియా అందుబాటులో లేదంటూ ఎందుకు వస్తున్నారంటూ చీత్కరించడంతో రైతులు దిగులుతో వెనుదిరిగారు. గతంలో అవసరమైన యూరియా సరఫరా జరిగేదని, ప్రస్తుతం కావాలనే కృత్రిమ కొరత సృష్టించి దండుకుంటూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సరిపడా యూరియా సరఫరా చేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు

# ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** భరతమాత ముద్దుబిడ్డగా జాతి గౌరవాన్ని హిందు ధర్మాన్ని కాపాడి హిందు సామ్రాట్‌గా పేరొందిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేగుంట గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. పాల్గొన్నవారు హిందూ బంధువులు పలు గ్రామాల ప్రజలు తదితరులు ఉన్నారు.



**వేములవాడ :** వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు అయ్యేరుపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికారపు రాకేష్, స్థానిక మాజీ సర్పంచ్ లు వడిజె మల్లయ్య, ఉల్లెందుల అంజయ్య, తాజా మాజీ కౌన్సిలర్ నిమ్మచెట్టి విజయ్, తూమ్ మదు, ఉల్లెందుల మల్లేశం గ్రామస్తులు నర్సింగం, లింగయ్య, తిరుపతి, శంకరయ్య,రాజు, నాగరాజు, వెంకటేష్, రాజు, బిమరావు, రాజు, హన్మయ, మల్లయ్య, మొండయ్య, శంకరయ్య, రాజయ్య, రాములు, రఘుపతి, దేవయ్య, శేఖర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**చందుర్తి :** దేశం కోసం,ధర్మం కోసం,జీవిత కాలం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు,మరాఠ సింహం,మొగలుల పాలిటి సింహ స్వప్నం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా జరిగాయి.మండల కేంద్రంలోని శివాజీ చౌక్ ,మండలంలోని మల్యాల గ్రామంలో బస్టాండ్ ఆవరణలో,నర్సింగాపూర్ గ్రామంలో మర్రి చెట్టు వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మార్త సత్తయ్య,సిరికొండ శ్రీనివాస్,మర్రి మల్లేశం,చిలుముల హన్మయ్య చారి,చిర్రం తిరుపతి,పొంచెట్టి రాకేష్,మార్త రాజు,గుగ్గిల్ల సాగర్,అత్తెన మహేందర్,లింగాల రాజయ్య,లోకోజు సతీస్,ఈసరి శ్రీనివాస్,కొడగంటి గంగాధర్,చింతకుంట సాగర్,గంగాధర్,పెరుక రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



**ఎల్లారెడ్డిపేట:** చత్రపతి శివాజి యువతకు ఆదర్శంగా నిలిచారని హిందు ఐక్యవేధిక అద్వర్యంలో భుధవారం ఎల్లారెడ్డిపేటలో భారీగా ర్యాలీని తీశారు.బుధవారం కిషన్‌దాస్ పేట అంగడి బజార్ నుండి కారుపై చత్రపతి శివాజి జయంతి సందర్భంగా ఫోటోను ఏర్పాటు చేసి పూలదండలతో ఊరెగింపు చేశారు. ద్విచక్రవాహనాలతో భారిగా ర్యాలీ తీశారు.కార్యక్రమంలో హిందు ఐక్యవేదిక సభ్యులు నాయకులునాయక్,పలువురు నాయకులు హిందునాయకులు పాల్గొన్నారు.



**వీర్నపల్లి:** మండల కేంద్రంలోని వన్‌పల్లి గ్రామంలో బుధవారం రోజున ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం యూత్ సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హైందవ సంస్కృతి సాంప్రదాయల పరిరక్షణ కోరకు చేసిన పోరాటం, వారు చూపిన తెగువను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా హైందవ ధర్మ పరిరక్షలుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గోన్నారు.



**చొప్పదండి:** చొప్పదండి పట్టణంలోని గీర్వాణి పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శివాజీ చిత్రపటానికి పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. శివాజీ భారతదేశ యోధులలో గొప్పవారని కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత, పాఠశాల కోర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్‌లున్నారు.



**ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆరెకుల సంఘం మండల అధ్యక్షుడు ఇరువాల శ్రీనివాస్ ఆద్వర్యంలో ఛత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంగిలె రామారావు హాజరయ్యారు. ఈ సంధర్బంగా మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఛత్రపతి శివాజీని ఒక దార్శనిక నాయకుడిగా, న్యాయమైన పాలకుడిగా, ధైర్య, స్వాతంత్రానికి చిహ్నంగా గుర్తుంచుకుంటామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఛత్రపతి శివాజీ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇంగిలె ప్రభాకర్, గైకోటి రాజు, తిప్పారపు వీరన్న, కరటపల్లి రాజు, ఎర్రబాటి రమేష్, మాజీ ఉపసర్పంచ్ రవికుమార్, శ్రీనివాస్, బాబురావు, రమేష్ తదతరులున్నారు.



**గోదావరిఖని :** మొఘలుల బారి నుండి భారతదేశాన్ని కాపాడిన గొప్ప వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన ధైర్య సాహసాలను, ఆశయాలను స్ఫూర్తిగా, మార్గదర్శకంగా తీసుకొని నేటి యువత దేశానికి సేవ చేయాలని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బుధవారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు అందే సమ్మరావు ఆధ్వర్యంలో గోదావరిఖని జీఎం కార్యాలయం మూలమలుపులో ఉన్న శివాజీ విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కోసి మిఠాయిలు పంచారు. శివాజీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గట్ల రమేష్, మారెల్లి రాజిరెడ్డిలతోపాటు పలువురు నాయకులు, స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



**పెద్దపల్లి టౌన్ :** బుధవారం రోజున పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజనీ శ్రీనివాస్ శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ తన మతాన్ని కాపాడుకుంటూ, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజ నీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు. తన ధీరత్వంతో నియంతృత్వాన్ని ఎదిరించిన ఆయన ధైర్య సాహసాలు యువతకు ఆదర్శం. వారు చూపిన మార్గం ఆదర్శం అన్నారు. ధర్మ రక్షణే ధ్యేయంగా స్వాభిమానమే ఆయుధంగా జాతి పౌరుషాన్ని చాటిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. ఇలాంటి గొప్ప వీరుల జీవిత చరిత్రను పిల్లలకు తెలియజేయాలనే ప్రయత్నంలో భాగంగా ఈ రోజు శివాజీ జయంతి వేడుకను పాఠశాలలో నిర్వహించడం జరిగిందన్నారు. శివాజీ జీవిత చరిత్రను చెబుతుంటే పిల్లలంతా ఆసక్తిగా విన్నారు. ఈ సందర్భంగా ఎల్ కె జి విద్యార్థులు టి. నైసిక మరియు ఎన్. రిషిక లు ఛత్రపతి శివాజీ వేషధారణలో వచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, సృజన, స్రవంతి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**చొప్పదండి:** ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సంధర్బంగా విశ్వహిందూ పరిషత్ చొప్పదండి మండల శాఖ ఆద్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా విశ్వహిందూ పరిషత్



చొప్పదండి మండల అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ మాట్లాడుతూ హిందూ ధర్మపరిరక్షణ కోసం 17 ఏళ్లకే శత్రువు వెన్నులో వణుకు పుట్టించిన గొప్ప యోధుడన్నారు. మొఘలులు సైతం వెనుకాడే విధంగా లక్ష సైన్యాన్ని తయారు చేసిన సమర్ధుడని, 27 ఏళ్ల పాటు యుద్ధభూమిలో వెన్ను చూపని శత్రుభయంకరుడిగా హైందవజాతి రక్షనే ధ్యేయంగా విధర్మీయుల గుండెల్లో నిద్రించిన ధీరుడని కొనియాడారు. కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు చేపూరి సత్యనారాయణ, కటుకం మహేష్, యెన్నం మునీందర్, చెట్టిపల్లి కిషన్, మంచికట్ల మల్లేష్, బత్తిని ప్రశాంత్, చిల్ల శ్రావణ్, ఓరుగంటి విష్ణువర్ధన్, గుండేటి శివశంకర్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, అనుమాండ్ల కోటేష్, గంగు సంపత్, రాజేందర్, ఎలిగేటి సుమన్ తదితరులున్నారు.

## అంతర్ జిల్లా దొంగ అరెస్ట్..

సిఐ నిరంజన్ రెడ్డి



**ప్రజాపక్షం / మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి సబ్ డివిజన్ పరిధిలో తాళం వేసి ఉన్న ఇళ్లు, మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఘరాణా దొంగను అదుపులోకి తీసుకున్నట్లు మెట్ పల్లి సీఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. బుధవారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వివారాలను వెలువడించారు. నిర్మల జిల్లా , భైంసా పట్టణానికి చెందిన మిట్టపల్లి లక్ష్మ ణ్ ,అలియాస్ రవి పుండలిక్ విజయ్ అనే వ్యక్తి గత కొద్ది సంవత్సరాలుగా నుండి పల్లు జిల్లాలో తాళం వేసిన ఇళ్లను గుర్తించి బంగారు, వెండి ఆభరణాలు,డబ్బులు, రోడ్లపై మోటార్ సైకిళ్లలు దొంగిలించి వాటిని మరో దొంగతనానికి ఉపయోగించి అక్కడ వదిలేసి వెళ్లేవాడు ఆ దొంగలించిన సోమ్మును అమ్మి వేసి మద్యం తాగుతూ లాడ్జి లో ఉంటూ జల్సాలు చేసేవాడు, ఇప్పటివరకు లక్ష్మ ణ్ పైన 40 దొంగతనాల కేసులు నమోదయ్యాయి అందులో 28 కోర్టులో పెండింగ కేసులు ఉన్నాయి, 12 కేసుల్లో జైలు శిక్ష అనుభవించాడు. 2024 డిసెంబర్ నెలలో బెయిల్ పై బయటకు వచ్చాడు. మాల్లాపూర్ మండలం ముత్యంపేట్ చెరుకు ఫ్యాక్టరి సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా అనుమాన స్థితిలో కనిపిస్తున్న లక్ష్మ ణ్ అదుపులోకి తీసుకొని విచారించగా 2025 జనవరి నెలలో నుండి మాల్లాపూర్ మండలం సిర్పూర్ గ్రామం, మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామంలో దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు నిందితుడి దగ్గడి నుండి 103 గ్రాముల బంగారం,125 గ్రాముల వెండి, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని వాడి విలువ 11 లక్షల రూపాయల వరకు ఉంటుదని, నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నాట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ అంతర్ జిల్లా దొంగను చాకచక్యంగా పట్టుకున్న సిఐ నిరంజన్ రెడ్డిని, మాల్లాపూర్ ఎస్ఐ రాజు, సిబ్బందిని జిల్లా ఎస్పి అశోక్ కుమార్, ప్రత్యేకంగా అభినందించారు.

## ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించుకుందాం

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు షుకురొద్దీన్...



**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, అల్ బీసీ మైనారిటీ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ శుకురొద్దిన్ అన్నారు. బుధవారం ఇళ్ళంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రుద్దీన్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పరిచయం అవసరం లేని వ్యక్తి అని, విద్యారంగానికి అందించిన సేవలు మరువ లేనివని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో లేనప్పుడే గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టి.జీవన్ రెడ్డిని గెలిపించుకున్నామని, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నామని కాంగ్రెస్ శ్రేణులంతా కసిగా పని చేసి నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ గా ఎన్నికల్లో గెలిపిస్తే విద్యారంగ అభివృద్ధికి, పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతారని అన్నారు. ఇందులో ఏఎంసి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, డైరెక్టర్స్ మచ్చ రాజేశం, ఐరెడ్డి సురేందర్ రెడ్డి, తాట్ల వీరేశం, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఎండీ జమాల్, బట్టి చంద్రమౌళి, ఎలుక అనిల్, మహమ్మద్ రఫీ, బాలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ఆర్మూర్:** మండలంలోని మచ్చర్ల గ్రామంలో పూలే అంబేద్కర్ యువ జన సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆర్మూర్ మాజీ ఎంపిపి పస్క నర్సయ్య హాజరై ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను, రక్తదాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. శివాజీ మనుస్మృతి నిబంధనలు కఠినంగా అమలులో ఉన్న ఆ కాలంలో శూద్రుడై ఉండి శివాజీ ఆయుధం చేపట్టాడు. జ్ఞాని అయ్యాడు. సర్వమత సహనంతో ప్రజల్ని సమభావంతో ఆదరించాడు. అంటరాని కులాల వారికి ఆయుధమిచ్చి వారిని సైనికులుగా తీర్చిదిద్దాడు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఒక్కోసారి ఒక్కొక్కరికి తమ వారిగా ప్రచారం చేసుకోవడం మన దేశంలో రాష్ట్రంలో కొత్తేమి కాదు. వారిలో ఛత్రపతి శివాజీ కూడా ఒకరు. శివాజీని ముస్లిం ద్వేషిగా చిత్రీకరించింది. అయితే ముస్లింలపట్ల, వారి మతం పట్ల శివాజీ ఎప్పుడూ ద్వేషభావం చూపలేదు అని చరిత్ర కారుడు సర్దేశాయి న్యూ హిస్టరీ ఆఫ్ మరాఠాస్ అనే తన పుస్తకంలో రాశారు. సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించడమే శివాజీ ప్రాథమిక లక్ష్యంగా పేర్కొన్నారని అన్నారు. కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ప్రాణధార బ్లడ్ బ్యాంకు సిబ్బంది, మచ్చర్ల గ్రామ యువకులు పచ్చుక రాములు, రాజు, ప్రసాద్, ప్రసాద్ గౌడ్, జగదీశ్వర్, మహేందర్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### నందిపేట్‌లో



**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండలంలోని అయిలాపూర్ గ్రామంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఘనంగా జరుపుకున్నారు. బిజెపి నాయకులు, యువకులు అందరు విగ్రహానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

### నిజామాబాద్ ప్రతినిధిలో

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ధర్పల్లి మండల కేంద్రంలోని శ్రీమేధా హైస్కూల్‌లో బుధవారం ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మదన్ సురేష్, ప్రిన్సిపాల్ జయరెడ్డి, ఉపాధ్యాయులు రమాదేవి, సోనీ, శృతి, శ్రావణి, రోజా, అశ్విని, అరవింద్, తిరుపతి, మౌనిక, రస్ఞ, భావన, జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి శివాజీ మహారాజ్‌స్ఫూర్తి



**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాలలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బిసి సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం బిసి సమాజ్ మంచిర్యాల కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి, జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని నెలకొల్పేందుకు సంబంధిత అధికారుల అనుమతులు ఇవ్వాలని, శివాజీ మహారాజ్ హిందూ స్వరాజ్య స్థాపన కోసం పోరాడిన విధంగానే, బహుజన సమాజం బిసి రాజ్యాధికార సాధన దిశగా సమష్టిగా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. బిసి సమాజాన్ని ఏకం చేసి, రాజకీయ అధికార స్థాపన కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సమాజ్ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్, బియ్యాల సత్తయ్య, పోరండ్ల శ్రీనివాస్, సల్ల విజయ్ కుమార్, జక్కం రవీందర్, గుమ్మల సుదర్శన్, బిరుదు రాజు, శ్రీధర్ రాజు, వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, మహిళా నాయకులు ఆకుతోట పద్మాదేవి, వీణవంక నాగలక్ష్మి , చెన్నూరు ఉమాదేవి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మంచిర్యాల టౌన్‌లో...



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్:** శివాజీ మహారాజ్ మతసామరస్యానికి ప్రతీక. అతని స్ఫూర్తితో అంతరాలలేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలని డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న అన్నారు. బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాదులను ఎదుర్కొని రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలు అండగా నిలవాలి అని అన్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పోరాడిన నాడే శివాజీకి నిజమైన వారసులమవుతామని పేర్కొన్నారు. శివాజీ పాలనలో రైతు, కార్మిక సంక్షేమానికి అధిక ప్రాధాన్యం దక్కిందని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు శివాజీ చరిత్రను వక్రీకరించి తమ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నేత మొగిలి లక్ష్మణ్, మాడిశెట్టి సత్యనారాయణ, బండారి సాయి, వెన్న మొండి, కీర్తి రాజు, మాడిశెట్టి సురేష్, రామగిరి రాజబాబు, మంతెన చంద్రకాంత్, తాజ్ ఖాన్, గజ్జల తిరుపతి, పొనగంటి యోసేపు తదితరులు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## ఆసిఫాబాద్ లో...



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఆరె సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ భవన్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టుపల్లి జయరామ్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ అందరికీ ఆరాధ్యుడని, చరిత్రకే వన్నె తెచ్చిన మహనీయుల జాబితాలో ఆయన ముందు వరుసలో ఉంటారని స్పష్టం చేశారు. శివాజీ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొలే బిక్కజి, డివిజన్ అధ్యక్షుడు బోర్కుటే తిరుపతి, మండల అధ్యక్షుడు గేడేకార్ సంతోష, ప్రధాన కార్యదర్శి నాగపూరి మారుతి, సహాయ కార్యదర్శి కురాట్కార్ రమేష్ ఉన్నారు.

## శివాజీ విగ్రహ స్థాపనకు అనుమతిచ్చి శివాజీ చౌక్‌గా మార్చాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ :** మంచిర్యాల పట్టణంలోని లక్ష్మి టాకీస్ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపనకు అధికారులు అనుమతి ఇచ్చి ఈ చౌరస్తాను శివాజీ చౌక్‌గా మార్చాలని ఛత్రపతి శివాజీ విగ్రహ స్థాపన కమిటి సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం ఈ చౌరస్తాలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం గత ఐదు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికి ఇంత వరకు అనుమతి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి ఇస్తు లక్ష్మి టాకీసు చౌరస్తాను శివాజీ చౌక్‌గా మార్చాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో వెరబెల్లి రఘునాథ్, కర్ణకంటి రవీందర్, బోయిని హరికృష్ణ, కిరణ్, మున్నారాజా సిసోడియా, పెద్దపల్లి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి



**ప్రజాపక్షం/బాన్సువాడ:** హిందూ ధర్మం కోసం ప్రతి ఒక్కరు పాటుపడి తమ సనాతన ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుడిమెట్ మహాదేవ్ స్వామి అన్నారు. బుధవారం బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో శివాజీ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని మహాదేవ్ స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో యువకులు, పెద్దలు, చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవ్ స్వామి మాట్లాడుతూ హైందవ గొప్ప ధీరుడు ఛత్రపతి శివాజీ అని, ఆయన ఆశయాలను, అడుగుజాడల్లో మనమందరం నడవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ మతాన్ని ఆరాధిస్తూ సనాతన ధర్మం కోసం కృషి చేసినప్పుడే సమాజం మారుతుందని, యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు దత్తపురం సాయిబాబా, మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ ముఖ్, గాండ్ల సాయిలు, గంగాధర్, దేవేందర్, దాసరి సాయిబాబా, యువకులు, శివ స్వాములు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### కెరమెరిలో

**ప్రజాపక్షం/కెరమెరి :** మరాఠ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలు బుధవారం మండల కేంద్రంలోని శివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పమాలలు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సెడ్మకి తుకారాం, గిత్తె గణేశ్, పెందోర్ శ్రీనివాస్, వాడై సుభాష్, కోట్నాంగే శ్రీనివాస్, ఉమేష్ మండలి, పూరీ నరేష్, అదే మున్నా, రామిల్లా మహేష్, కైలాష్, తదితర యువకులు పాల్గొని శివాజీ మహారాజ్ సేవలను స్మరించుకున్నారు.

### రెబ్బెనలో

**ప్రజాపక్షం/ రెబ్బెన:** రెబ్బెన మండల కేంద్రంలో బుధవారం ఛత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరె సంఘం మండల అధ్యక్షులు సుభాష్ జెండా ఆవిష్కరించి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆరె సంఘం నాయకులు రామోజీ తో పాటు వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ రెబ్బెన మండల అధ్యక్షులు ఎల్ రమేష్, మోడెం చిరంజీవి గౌడ్, రంగు మహేష్ గౌడ్, బొమ్మినేని శ్రీధర్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

ప్రజాపక్షం/ మంచిర్యాల: మంచిర్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఆర్. మోగశ్రీ, శాశ్వత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై, తమ ప్రతిభను నిరూపించుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాబిన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాసంతో పాటు క్రీడల్లోనూ అద్భుత ప్రతిభను కనబర్చడం అభినందనీయం అని, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని, క్రీడా రంగంలో రాణించాలనే పట్టుదల విద్యార్థులకు ఉత్సాహాన్ని, సమర్థతను పెంచుతుంది అని తెలిపారు. విద్యార్థులు సాధించిన విజయానికి కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ నాగేశ్వర్ రావు, ఎఒ విలాస్, జోనల్ పి.ఇ.టి. రాజేందర్, పి.ఇ.టి. అక్షయ్ కుమార్, ఉపాధ్యాయులు రేఖ, అనూష అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల్లో రాణించడం విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని, క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని వారు పేర్కొన్నారు. క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగితే భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు దక్కుతాయని తెలిపారు.

## ఉపాధ్యాయుల ఉదారత

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజి లో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్న దేవరాజు ఈ నెల 5వ తేదీన సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వెళుతూ గుండె పోటుతో కుప్పకూలి హఠాన్మరణం చెందారు. అయితే వారి ఇంటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా బోథ్ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు, పోషకులు అలాగే రాష్ట్రంలో ఉన్న మోడల్ స్కూల్ సిబ్బంది, బోథ్ మండల టీచర్లు ఆర్థికంగా తోడ్పాటు అందించి మొత్తం 1,51,121 రూపాయలు సమకూర్చి దేవరాజు కుటుంబానికి అందజేశారు.

# ఇందిరమ్మ మోడల్ హౌస్ పనుల పురోగతి పరిశీలన

**ప్రజాపక్షం/ సిర్పూర్ టి :** ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను వేగంగా పూర్తిచేయాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఈ నెలాఖరులోగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని ఎంపిడిఒ సత్యనారాయణ అన్నారు. బుధవారం సిర్పూర్ టి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను ఎంపిడిఒ సత్యనారాయణ, డిఇ వేణుగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సత్యనారాయణ మాట్లాడుతూ పనులను వేగంగా పూర్తిచేయాలని, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ఈ నెలాఖరులోగా నిర్మాణం పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రజలకు ఆవాస సదుపాయాలను మెరుగుపరిచేందుకు రూపొందించిన ప్రాజెక్టుగా, దీనిని గట్టి పునాదులతో నాణ్యతా ప్రమాణాలకు లోబడే పూర్తి చేయాలని డిఇ వేణుగోపాల్ పేర్కొన్నారు. నిర్మాణంలో ఉపయోగిస్తున్న సిమెంట్, ఇసుక, ఇతర నిర్మాణ సామగ్రి నాణ్యతను పరిశీలించాలని, ఎలాంటి లోపాలు లేకుండా నిర్మాణం కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు పేద ప్రజలకు ఆశాజ్యోతి కావాలంటే, వాటిని సమయానికి, నాణ్యతతో పూర్తిచేయడం అత్యవసరమని అధికారులు అభిప్రాయపడ్డారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడానికి అవసరమైన సిబ్బందిని అందుబాటులో



ఉంచాలని, ఎక్కడైనా జాప్యం జరుగుతున్నా వెంటనే పరిష్కార మార్గాలు అన్వేషించాలని అధికార యంత్రాంగానికి సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, నిర్మాణ పనులను నిర్వర్తిస్తున్న కాంట్రాక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/మందమర్రి:** కెకె 5 గనిలో గైర్హాజరు కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించి, విధులకు హాజరై ఉద్యోగ భద్రతను కాపాడుకోవాలని గని మేనేజర్ ప్రవీణ్ సూచించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గైహాజరు కార్మికులను ఉద్దేశించి మేనేజర్ మాట్లాడారు.

**ఉద్యోగ భద్రతకు హాజరుకావడం అవసరం**

ఏ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో మంచి వేతనాలు లభిస్తున్నాయని, ఉద్యోగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్మికులకు విధుల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైతే వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం నుంచి గైహాజరు కార్మికులపై సర్కులర్ వచ్చినట్లు తెలిపారు. భూగర్భ కార్మికులు నెలకు 16 మాస్టర్లు, ఊపరి తల కార్మికులు 20 మాస్టర్లు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తరచూ గైహాజరైన కార్మికులకు కౌన్సిలింగ్ కొనసాగుతుందని, నిర్లక్ష్యంగా ఉంటే డిస్మిస్ అయ్యే ప్రమాదం ఉందని, దీని వల్ల కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటాయని హెచ్చరించారు.

**సమస్యల పరిష్కారానికి సంస్థ సహకారం**

అనారోగ్యం, గాయాలు, శారీరక నొప్పులతో బాధపడుతున్న కార్మికులు తమ సమస్యలను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లితే, వారికి కొన్ని రోజులు సర్ఫేస్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మేనేజర్ తెలిపారు. అయితే, అప్రమత్తంగా లేకుండా విధులకు గైహాజరై, తాము కూడా ఇబ్బందులు ఎదుర్కోవడం, సంస్థకు భారం కావడం మంచిది కాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రక్షణాధికారి రమేష్, సంక్షేమ అధికారి శ్రీమతి ఆకుల రవళి, ఆఫీస్ సూపరింటెండెంట్ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మంద జ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**ప్రజాపక్షం/ఆర్మూర్:** ఆర్మూర్ మునిసిపల్ కేంద్రంలో బుదవారం ఓ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ నిజమైన సేవచేసే వారిని గెలిపించాలని, రాజ్యసభల్లో ఎటుచూసినా పెట్టుబడిదారులతోనే నిండిపోయిందని అన్నారు. డిఎస్పి ఎమ్మెల్సీ అభ్యర్థి మంద జ్యోతికి ఎస్‌సి, ఎస్‌టి, బిసి పట్టభద్రులు అండగా నిలిచి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదర్శ కుటుంబం నుంచి వచ్చిన నేత్ర వైద్య నిపుణురాలు డాక్టర్ మంద జ్యోతిని పట్టభద్రులు ఎమ్మెల్సీగా సీరియల్ నెంబరు 9ని గెలిపించాలని కోరారు.

## ఎండాకాలం నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**ప్రజాపక్షం/వాంకిడి:** ఎండాకాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ సత్యనారాయణ అన్నారు. బుధవారం వాంకిడి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో ఎంపిడిఒ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమంగా నిర్వహించాలని, అలాగే నర్సరీలలో విత్తనాల మొలకలు తేలేలా తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట షేడ్ నెట్ ఏర్పాటు చేసి మొలకెత్తని విత్తనాల స్థానంలో కొత్త విత్తనాలు నాటాలని ఆదేశించారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను వేగంగా ప్రారంభించాలని, తద్వారా కూలీలకు ఉపాధి లభించేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల ప్రణాళికాధికారి, అసిస్టెంట్ ఇంజినీర్, ఉపాధి హామీ కార్యదర్శి, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి నివారణకు సమగ్ర చర్యలు

**ప్రజాపక్షం /సిర్పూర్ (టి):** ఎండాకాలంలో గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా గత అనుభవాల ఆధారంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోజూ పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమంగా నిర్వహించాలని, అలాగే నర్సరీలలో పూర్తి స్థాయిలో విత్తనాల మొలకలు తేలేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైన చోట షేడ్ నెట్ ఏర్పాటు చేసి, మొలకెత్తని విత్తనాల స్థానంలో కొత్త విత్తనాలు నాటాలని సూచించారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు తగ్గుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులను తక్షణమే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపాధి కల్పించడం ద్వారా వలసలు నిరోధించేందుకు ప్రయత్నించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎఇ జాడి శ్రీనివాస్, ఎపిఒ చంద్రయ్య, ఇసి నగేష్, పంచాయతీ కార్యదర్శులు తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఎన్ఎంఎంఎస్‌కు చింతగూడ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్:** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతగూడలో 8వ తరగతి చదువున్న విద్యార్థిని సొతుకు అశ్రిత నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కుసుమ సుధాకర్ తెలిపారు. నవంబర్ 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ ఎంపిక పరీక్షలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఈ స్కాలర్ షిప్‌నకు ఎంపిక కావడం జరిగిందని దీంతో విద్యార్థికి ప్రతీ సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున ఈ సంవత్సరం 8వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ విద్య పూర్తయ్యే వరకు నాలుగు సంవత్సరాలలో మొత్తం 48 వేల రూపాయల స్కాలర్‌షిప్ విద్యార్థి బ్యాంక్ అకౌంట్‌లో ప్రభుత్వం నేరుగా సమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని సొతుకు అశ్రితను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గులాబ్ రావు, మోహన్, సంతోషి రేఖ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## జాలర్ల వలకు చిక్కిన అరుదైన చేప



**ప్రజాపక్షం/హాజీపూర్:** ఎల్లంపల్లి ప్రాజెక్టు లో జాలర్ల వలకు అరుదైన చేప చిక్కింది.గుడిపేట్ గ్రామానికి చెందిన జాలర్లు బుధవారం ఎల్లంపల్లి ప్రాజెక్ట్ లోకి చేపల వేటకు వెళ్లారు. ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ లో కట్టిన వలకు అరుదైన చేప చిక్కింది.దీంతో చేపలు కొనుగోలు చేసేందుకు వచ్చిన వారు ఆసక్తిగా చూస్తూ, వారి సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసారు. కాగా జాలర్లు మాట్లాడుతూ ఇలాంటి చేపను ఎల్లంపల్లి లో ఎప్పుడు చూడలేదని దీనిని శీకు మొట్ట అంటారని తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసిన తపస్ సభ్యులు

**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం శివాజీజయంతిని పురస్కరించుకొని తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యార్తులకు విద్యాశాఖ అదికారి నాగేశ్వర్‌రావు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇవో నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ఎలాంటి ఆందోళన చెందకుండా మంచిగా చదువుకొని పరీక్షలు రాసి ఉత్తీర్నులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు విజయ్‌కుమార్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భునేకర్ సంతోష్, రాష్ట్ర బాధ్యులు రవిందర్ ఆర్య, తారాచంద్, కిష్టయ్య, సాయిలు, రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సర్టిఫికెట్ల అందజేత

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్:** సర్టిఫికెట్లను మర్చిపోయి బస్సు దిగిన భాదితుడికి డిఎం విశ్వనాథ్ ఆ సర్టిఫికెట్లను అందజేశారు. వివరాల్లోకి వెళితే తిర్యాని కి చెందిన దేవిదాస్ బుధవారం ఆసిఫాబాద్ నుండి తాండూర్ కు ప్రయాణం చేశాడు. అతని భార్యకు సంబంధించిన సర్టిఫికెట్స్ ను తాండూరులో బస్సు దిగుతూ మరిచిపోయాడు. ఇది గమనించిన కండక్టర్ మనెమ్మ డిఎం విశ్వనాథ్ కు సర్టిఫికెట్లను అప్పగించింది. డిఎం సర్టిఫికెట్లకు సంబంధించిన అడ్రస్ ను తెలుసుకొని వారికి సమాచారం అందించడంతో ఆ బాధితుడు ఆసిఫాబాద్ డిపో కు చేరుకున్నారు. డిపో మేనేజర్ సంబంధిత స్టడీ సర్టిఫికెట్లను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ ఎంతో కష్టపడి విద్యను అభ్యసించి ఉపాధి కోసం ఉపయోగపడే సర్టిఫికెట్లు పోతే చాలా ఇబ్బందులకు గురవుతారని వాటిని గమనించి సురక్షితంగా బాధితులకు అందించడం సంతోషంగా ఉందన్నారు. సర్టిఫికెట్లను గుర్తించి డిపోలో అందించిన కండక్టర్, డ్రైవర్ ను పలువురు అభినందించారు.

## ఘనంగా సీతారామాలయ 3వ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె హరిపూర్ గ్రామంలో బుధవారం కొత్తగా నిర్మించిన శ్రీ సీతారాముల వారి గుడిలో మూడవ సారి దాతల సహకారంతో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి అన్న వితరణ చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వచ్చి వార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి ఛైర్మన్ నర్సయ్య, కోశాధికారి కపిల్ గౌడ్‌లు మాట్లాడుతూ రాములవారి గుడి నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వార్షికోత్సవాన్ని దాతల సహకారంతో, గ్రామస్తుల సహకారంతో ఘనంగా నిర్వహించామని చెప్పారు. అలాగే శ్రీరామనవమి జయంతి సందర్భంగా పెద్ద ఎత్తున జాతర ఉంటుందని, గ్రామ చుట్టుపక్కల వారు అందరు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన దాతలకు, సేవకులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు దుర్కి లక్ష్మణ్, లింబాగౌడ్, దుర్కి బాబు, నర్సింగ్, చిగుర్ల మల్లేశ్, కనికరం రవికుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** హిందూ హృదయసామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. బుధవారం ఇందూరు నగరంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాంగ్రా బోర్గాం ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న శివాజీ మహారాజ్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గాజుల్‌పేట్, నాందేవ్‌వాడ, శివాజీచౌక్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మరక్షణ కోసం మొఘులులను ఎదిరించి హిందూ స్వహిందూ యువత మేల్కొని హిందూ ధర్మాన్ని పరిరక్షించాల్సిన సమయం ఆసన్నమైందని 2048 నాటికి హిందూ దేశంగా మార్చటానికి ప్రతి హిందూ యువకుడు ప్రతిజ్ఞ చేయాలని, ఛత్రపతి శివాజీ మహారాజ్ మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్‌గౌడ్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ బూస



ఆంజనేయులు, ఇందూరు శివాజీ సేవా సమితి సభ్యులు ముజ్జ లక్ష్మణ్‌రావు, దిగంబర్, అంబదాస్, విజయ్, భాస్కర్, అరుణ్, శివాజీ, ఉత్సవ సమితి సభ్యులు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ అవరణలో శ్రీఅలివేలుమంగ, పద్మావతి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా టీఎన్‌జీవో పెద్దజల్లి జిల్లా అధ్యక్షుడు, అంతర్గాం మండల తహసీల్దారు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ఛైర్మన్, తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రటరీ తూము రవీందర్ పటేల్ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా చేపట్టిన శోభాయాత్రలో రవీందర్ పాల్గొన్నారు. మహిళలు, కళాకారుల కోలాట నృత్యాలు, భక్తుల భజన కార్యక్రమాలు, శ్రీవేంకటేశ్వరస్వామి, మహిషి పంజారీల వేషధారణలు, విద్యుత్తు వెలుగుల కాంతుల మధ్య నిర్వహించిన శోభాయాత్ర అందరిని ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు తహసీల్దారు రవీందర్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బొంకూరు శంకర్, రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ రాజగోపాల్, పెద్దపల్లి జిల్లా పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ ప్రభాకర్, ఎన్‌జీవో జిల్లా సెక్రటరీ సత్యనారయణ, కొమురయ్య, లంకల బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ‘చలో దిల్లీ’ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/గోదావరిఖని:** ఆర్ఎస్ఎస్, బీజెపి ఫాసిస్టు, కార్పొరేట్, మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలని, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, ఫెడరలిజానికై పోరాడుదామని పిలుపునిస్తూ ఈనెల 28న దిల్లీలో చేపట్టనున్న సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ గోదావరిఖనిలో కరపత్రాలను ఆవిష్కరించినట్లు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ‘కార్పొరేట్ కా సాత్, కార్పొరేట్ కా వికాస్’ అనే నినాదంతో మోదీ పాలన కొనసాగుతున్నదన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, నాయకులు గూడూరు వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, తీగుట్ల రాములు, తూళ్ల శంకర్, కలువల రాయమల్లు, ధర్మాజీ నరసయ్యలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నా

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్లేకార్డులతో నల్లబ్యాడ్జీలను ధరించి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో నిరసన చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నులకు కార్పోరేటర్ వ్యక్తులకు అనుకూలంగా ఉందని, ఈ దేశంలో జీఎస్టీ చెల్లిస్తున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలకు వ్యతిరేకంగా ఉందని వ్యవసాయ రైతాంగానికి, నిరుద్యోగులకు ఈ బడ్జెట్‌లో నామమాత్ర కేటాయింపు ఉన్నాయన్నారు. బోధన్‌బీదర్ రైల్వే మార్గం ఊసే లేదని, ఈ మధ్యకాలంలో ప్రకటించిన పసుపు బోర్డుకు నిధులు కేటాయించలేదని ఇకనైనా బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. దేశంలో రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రిచడం కోసం ఈ బడ్జెట్ రూపొందించలేదని పేద వర్గాలను వదిలి సంపన్నవర్గాలకు రాయితీలు చెల్లించేలా ఈ బడ్జెట్ ఉందని, తెలంగాణ విభజన హామీ కేటాయింపులు లేవని, జాతీయ గ్రామీణ ఉపాధి పనులను సంవత్సరాని 200 రోజులకు పెంచుతూ రూ.600 లు కూలీ చెల్లించే బడ్జెట్ రూపొందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌బాబు, ఆకుల పాపయ్య, వనమాల కృష్ణ, ఖాజా, గంగాధర్, రాజేశ్వర్, రాజయ్య, పెద్ది వెంకట్రాములు, నూర్జహాన్, సుధాకర్, వెంకన్న, సాయన్న, గంగాధర్ పాల్గొన్నారు.




## విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు

**ప్రజాపక్షం/నస్పూర్:** రాష్ట్ర విద్యారంగ అభివృద్ధిలో భాగంగా ప్రతిష్టాత్మకమైన మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య అన్నారు. బుధవారం సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటు కొరకు స్థల సేకరణపై ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పర్యటించి, సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, అభిలాష అభినవ్, ఆదిలాబాద్, కుమ్రంభీమ్ ఆసిఫాబాద్, ఉట్నూర్ అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, దీపక్ తివారి, యువరాజ్, ఆదిలాబాద్ ట్రైనీ కలెక్టర్ అభిగ్యన్ మొహియ లతో కలిసి విద్యాశాఖ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, సిసి కెమెరాలు, ప్రాక్టికల్, థియరీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కళాశాలలకు విద్యార్థుల హాజరుశాతం, స్లిప్ టెస్టులు, అడ్మిషన్ల ప్రక్రియ ఇతర అంశాలపై అధికారులతో సమీక్షించారు. స్థల కేటాయింపు ప్రక్రియ పూర్తి అయిన ప్రాంతంలో అవసరమైన అనుమతులు, సంబంధిత పనులను వేగవంతం చేయాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాలు అనువుగా ఉన్నాయా, లేదా పరిశీలించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేయించాలి : కలెక్టర్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** ఆయా పాఠశాలల్లోని విద్యార్థులందరి ఆధార్ బయోమెట్రిక్‌ను అప్‌డేట్ చేయించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా భవిష్యత్తులో జేఈఈ వంటి పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తవని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. హైదరాబాద్ నుండి వీసీ ద్వారా డిప్యూటీ డైరెక్టర్ చైతన్య రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐదేళ్లలోపు వయస్సు గల చిన్నారులు 61412 మంది పదిహేను సంవత్సరాల వయస్సు గల వారు 40275 మంది ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ పెండింగ్‌లో ఉందని డీడీ చైతన్యరెడ్డి తెలిపారు. ఈ విషయమై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్‌కు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాధికారి అశోక్‌ను ఆదేశించారు. ఆయా పాఠశాలల వారిగా ముందుస్త సమాచారం అందిస్తూ బయోమెట్రిక్ అప్‌డేట్ జరగని విద్యార్థులతో అప్‌డేట్ చేయించాలన్నారు. ఆధార్ సేవలలో సాంకేతిక సమస్యలు, ఇతర ఇబ్బందులను పరిష్కరించేందుకు జిల్లాలో మెగా క్యాంప్ నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్, ఈడీయం కార్తీక్, డీయంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, లీడ్ బ్యాంకు మేనేజర్ అశోక్ చౌహాన్, డీడబ్ల్యుఓ రసూల్‌బీ, డీఎస్సీడీఓ నిర్మల, పోస్టల్ అధికారి సాయిబాబా పాల్గొన్నారు.



## అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలి



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** అన్నిరకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ వైద్యులను ఆదేశించారు. బుధవారం పోతంగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు సందర్శించారు. అందుబాటులోని వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు రోగులకు అం దిస్తున్న చికిత్సలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఎంతమంది రోగులు చికిత్స కోసం ఆస్పత్రికి వస్తున్నారనే వివరాలను రిజిస్ట్రర్‌లో పరిశీలించారు. అన్నిరకాల మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యులకు సూచించారు. రోగులను పలుకరించి వారికి మెరుగైన వైద్య సేవలందుతున్నాయా, పీహెచ్‌సీలోనే ఔషధాలను అందిస్తున్నారా అని ఆరా తీశారు. సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వర్తించాలని మెడికల్ ఆఫీసర్‌కు, సిబ్బందికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులున్నారు.

## శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలి

**ప్రజాపక్షం/ఎడపల్లి:** యువత చత్రపతి శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని పిట్ల కృష్ణ మహారాజ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ఠానాకలాన్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో కృష్ణ మహారాజ్ పాల్గొని, శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీకి మొదటి గురువు తన తల్లి అని, ఆమె ధర్మం, నిజాయితీ, దేశభక్తి తదితర మంచి అలవాట్లను నేర్పారన్నారు. దీంతో శివాజీ గొప్ప దేశభక్తుడిగా పోరాట యోధుడిగా వీరుడిగా పేరుగాంచారన్నారు. శివాజీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర కిరణ్ గెంటే శ్రీనివాస్, సుర శివ, బంజ గంగాధర్, సుర తరుణ్, రాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలిపించినందుకు నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/బాన్సువాడ:** జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో తనను ఎంపిగా ఆశీర్వదించి బాన్సువాడ నియోజకవర్గం నుంచి మెజార్టీ ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని ఎంపి సురేష్ షెట్కార్ అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణ శివారులోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పాల్గొని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందని, ఏడాదిలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టబద్రులు అండగా నిలిచి అభ్యర్తి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో తెలిపించాలన్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేయడంతో బలగం ఎక్కువైందని ఈసారి మెజార్టీ ఎక్కువ తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లను నియోజకవర్గానికి 3500 ఇండ్లను కేటాయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారన్నారు. ఈ సందర్భంగా ఎంపి సురేష్ షెట్కార్‌ను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు మాజీ డిసిసి ఛైర్మన్ పోచారం బాస్కర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ కూనిపూర్ రాజారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుల కాలేక్, మార్కెట్ కమిటి ఛైర్మన్‌లు సురేస్ బాబా, గైక్వాడ్ హనుమంతు, దుర్గం శ్యామల, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్‌లు నార్ల సురేష్ గుప్తా, నాయకులు శ్రీనివాస్ గౌడ్, అంబర్ సింగ్, కొట్టం మనోహర్, పుప్పాల శంకర్, లక్ష్మణ్, రఘు, బుజ్జి, పిట్ల శ్రీధర్, గంగుల గంగారాం, నార్ల నందకిషోర్ గుప్తా, తోట అరుణ్, గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్న కేంద్రం



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**దేశంలో బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం, యుజిసి ప్రతిపాదనలతో విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి, కాషాయికరీణ, ప్రయివేటికరణ చేసే కుట్రలను విద్యార్థులను తిప్పికొట్టాలని, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగ హామీల అమలుకు నిధులు కేటాయించాలని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వని, తెలంగాణ యువతకు కేంద్రం నుండి ఎలాంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించని తెలంగాణ విద్యార్థి, యువత పట్ల కక్ష్య పూరితంగా వ్యవహరిస్తున్నా బిజెపిని పట్టభద్రుల ఎన్నికల్లో విద్యార్థులు, యువత ఏకం అయి ఓడించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా జనరల్ బాడీ సమావేశం కుర్ర రాకేష్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని కార్మిక భవనంలో జరుగగా, ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రజా ప్రభుత్వం ఏర్పడి రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రియింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలు పక్క భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే కేజిబివి పాఠశాలలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. నూతన జిల్లా అధ్యక్షుడిగా కుర్ర రాకేష్, నూతన జిల్లా కార్యదర్శిగా మంద అనిల్‌కుమార్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షులు పెండెల ఆదిత్య, మల్యాల శ్రీజ, పుట్టి సాత్విక్, సహాయ కార్యదర్శులు మల్లమరి జాషువా, పెంట భరత్, కుక్కల నివాస్, కమిటీ సభ్యులు మేఘన, మమత, అఖిల, రేవతి, దౌంతి, అరుణ్, పల్లి శ్రీకాంత్, రామ్, నవదీప్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రహ్మణపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్.ఎస్.నిఖిలేష్ పెట్రోల్ బంకును రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బుధవారం ప్రారంభించారు. అంతర్గాం మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలతోపాటు రామగుండం పట్టణం, పాలకుర్తి, వెల్గటూర్, ధర్మారం మండలాలకు వెళ్లే వాహనదారులకు, ప్రజలకు ఈ పెట్రోల్ బంకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. పెట్రోల్ బంకు ఏర్పాటు చేసిన బంకు యాజమానులు, నిర్వాహుకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కోసం కౌన్సిలింగ్

**ప్రజాపక్షం/రామగిరి:**రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు ఆదేశాల మేరకు రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 179 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 88 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 38 మంది ఉద్యోగులు హాజరై, 34 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రా రెడ్డి, సాయికృష్ణ, ఎస్టేట్స్ అధికారి శ్యామల,సివిల్ అధికారి ఫణీంద్ర, డివై పి.ఎం. వి.సునిల్ ప్రసాద్, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి

**ప్రజాపక్షం/రామగిరి:** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఒకరి మీద ఆధారపడకుండా,వారు సొంతంగా ఆర్థికాభివృద్ధి మెరుగుపరచుకోవడానికి ఆర్ కే ఎస్ అపన్న హస్తం ద్వారా ఉచిత కుట్టు మిషన్ ద్వారా మహిళలు స్వయంకృషితో ఆర్థిక అభివృద్ధి సాధించడానికి రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల శారద కుమారస్వామి దంపతులు ఒక గొప్ప ఆలోచనకు శ్రీకారం చుట్టారని ఎన్ ఏ సి ఏ డి రమేష్ అన్నారు. బుధవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ని 300 మంది మహిళలకు నాలుగు బ్యాచులుగా వేరుచేసి గత కొంతకాలంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసి నిపుణురాళ్లతో శిక్షణ ఇప్పించారనీ కావలసిన ,కత్తెరలు,జాకెట్ పీసులు, కుట్టడానికి సామాగ్రి,కుర్చీలు సొంత ఖర్చులతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని నడిపిస్తున్నారు. శిక్షణ పూర్తయిన మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తున్నారు.ఈ ఒకరోజు శిక్షణ తీసుకొని సర్టిఫికెట్లు పొందడం కోసం ప్రతి ఒక్క మహిళ 1250 రూపాయలు వెచ్చించాల్సి ఉంటుంది.ఈ క్రమంలో నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రోజుకు 15 మంది చొప్పున 300 మందికి పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్లు అందజేయనున్నారు, ఈ కార్యక్రమంలో రేండ్ల శారదకుమారస్వామి, ఎన్.ఏ.సి ఇన్స్ట్రక్టర్ సబిత,లయన్స్ క్లబ్ పెద్దపల్లి మాజీ అధ్యక్షులు డా. కే శ్రీనివాస్, శిక్షణ నిపుణురాలు శ్యామల స్వప్న, కే. కవిత శిక్షణ పొందుతున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి నేపథ్యంలో ముమ్మర ఏర్పాట్లు ప్రారంభం

**ప్రజా పక్షం/వేములవాడ :** వేములవాడ రాజన్న ఆలయ పరిసర ప్రాంతాల్లో మహాశివరాత్రి జాతర నేపథ్యంలో అధికారులు. ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రాంతంలో శివార్చన,ప్రత్యేక క్యూలైన్స్, ధర్మగుండం సమీపంలో అభివృద్ధి పనులు బుధవారం చేపట్టారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తులకు వేగంగా దర్శనమయ్యే విధంగా కృషి చేస్తున్నామని ఆలయ అధికారులు చెబుతున్నారు. అందరి సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. కమాన్స్, గోపురాలకు విద్యుత్ దీపాలు,పార్కింగ్ ఏరియాలో, సైన్ బోర్డ్స్ పనులను ఈఈ రాజేష్ పరిశీలించారు. ఆయన వెంట డి ఈ మైపాల్ రెడ్డి, ఏ ఈ రామ్ కిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పట్టభద్రులకు న్యాయం

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రంగారావు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ రాష్ట్రంలోని పట్టభద్రులకు న్యాయం జరుగుతుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. బుధవారం రోజున జిల్లా కేంద్రంలోని క్యాంప్ ఆఫీసులో పట్టభద్రులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ27 న జరగబోయే పట్టభద్రుల ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పెద్దపల్లి మండల పట్టణ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులు కృషి చేయాలని అన్నారు. పట్టభద్రులంతా మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డి కే వేసి మరోసారి కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, వైస్ చైర్మన్ కూర మల్లరెడ్డి, మండల అధ్యక్షులు కదర్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్,నుగిళ్ల మల్లన్న, బండారి రాంమూర్తి, సందనవేణి రాజేందర్, ఎనగందుల ప్రదీప్, భూతగడ్డ సంపత్, బొడ్డుపెల్లి శ్రీనివాస్, ఉప్పు రాజు, ఏడవెల్లి శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు,పాల్గొన్నారు.

# నూతన అంగన్వాడీ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/కోనరావుపేట :** నూతన అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి నిర్మాణాలు త్వరగా నిర్మాణాలు జరిగేలా చూడాలని వేములవాడ సిడిపివో సౌందర్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని నూతన అంగన్వాడీ నిర్మాణాలకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలు నిమ్మపల్లి, జై సేవాలాల్ ఊరు తండా, ధర్మారం గ్రామాలలోని స్థలాలను సందర్శించి కాంట్రాక్టర్లతో మాట్లాడారు. అంగన్వాడీ రిపేర్లకు సంబంధించి అంగన్వాడీ కేంద్రాల్లో అబ్రిడేషన్ వర్క్ టాయిలెట్స్‌వర్క్స్‌కు సంబంధించి గ్రామాలను సందర్శించి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కాంట్రాక్టర్లతో మాట్లాడారు. మల్కపేట, ధర్మారం అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి కేంద్రాల పనితీరును, వసతులను, ఆరోగ్య లక్ష్మి పథకం కింద అందించబడే పోషకాహారం గర్భవతులకు బాలింతలకు పిల్లలకు అందరికి అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు గంగా లక్ష్మి , కనకమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరి పంటలను పరిశీలించిన అధికారి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని సోమనపల్లి, ఎల్లంపల్లి, ఆకెనపల్లి గ్రామాల్లో తెగుళ్లు సోకిన వరి పంటలను మండల వ్యవసాయాధికారి కాల్వల సతీష్ పరిశీలించారు. పంటలు పసుపు రంగులోకి మారడంతో వెంటనే తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఎరువులను పది రోజుల వ్యవధిలో రెండుసార్లు పంటలపై పిచికారీ చేయాలని సూచించినట్లు తెలిపారు. సకాలంలో నివారణ చర్యలు చేపట్టకపోతే మొక్కలు నశించిపోయ్యే అవకాశముందని రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేసినట్లు తెలిపారు.

# అభివృద్ధి మాటున కూల్చివేతలు, భయబ్రాంతులు!

**ప్రజాపక్షం/గోదావరిఖని :** గోదావరిఖని లక్ష్మీనగర్, కల్యాణ్‌నగర్, చౌరస్తా, గాంధీనగర్ ప్రాంతాల్లో అభివృద్ధి మాటున కట్టడాలు కూల్చివేస్తూ వ్యాపారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారంటూ రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌పై బీఆర్ఎస్ రాష్ట్ర, కార్మిక సంఘాల నాయకుడు కౌశిక హరి తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బుధవారం గోదావరిఖనిలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయలో మక్కన్‌సింగ్ ఏడవడంతో ప్రజలు ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించారని, కానీ ఆయన గెలిచాక మాత్రం ప్రజలను, వ్యాపారుస్తులను ఏడిపిస్తూ సంతోషపడ్తున్నారన్నారు. కూల్చివేతలతో వ్యాపారాలు నిలిచి కొందరు, విక్రయాలు లేక మరికొందరు, ఆసలు దుకాణాలే లేక మరికొందరు, కుటుంబాలను పోషించుకోలేక ఇంకొందరు ఇలా అందరిని వీధిన పడేసిన చరిత్ర, ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం కూడ నెరవేర్చలేదన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి కెటీఆర్ మంజూరు చేసిన రూ.150 కోట్లు, మంజూరైన అమృత్ నిధులు రూ.200 కోట్లతోనే ప్రస్తుతం అభివృద్ధి చేపడ్తున్నారన్నారు. జెన్‌కోచే నిర్మించాల్సిన పవర్ ప్లాంటు విషయంలో కాలాయాపన చేస్తూ సింగరేణి, జెన్‌కో సంయుక్తంగా నిర్మిస్తారని ఒప్పుకోవాల్సిందిగా జెన్‌కో ఉద్యోగులను బెదిరింపులకు గురిచేయడం సరైందికాదన్నారు. ఒసీపీ5, ఆర్ఎఫ్‌సీఎల్‌లో స్థానికులకు ఉపాధి కల్పిస్తానని, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పిన ఎమ్మెల్యే ఏ ఒక్క హామీని నెరవెర్చలేదన్నారు. తాను పుట్టిన ఊరైన రామగుండం పట్టణాన్ని కూడ అభివృద్ధి చేయని ఎమ్మెల్యే ఇక గోదావరిఖని నగరాన్ని ఏవిధంగా మారుస్తాడని ఆరోపించారు. ఎమ్మెల్యే 16 ఏళ్ల పాలనలో మట్టి, ఇసుక, బూడిద అక్రమాలు జోరుగా సాగుతున్నాయన్నారు. స్థానికేతర కాంట్రాక్టర్లు దోచుకునేలా వారికి సహకరిస్తున్నారని ఆరోపించారు. ఎన్టీపీసీ బూడిద దోచుకునేలా చేస్తూ నిర్వాసితుల కుటుంబాలకు మాత్రం బూడిద కాలుష్యాన్ని మిగులుస్తున్న ఘనత ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కే దక్కుతుందన్నారు. గోదావరిఖని ప్రాంతంలోని 1,500 లారీలకు బూడిద లోడు లభించకపోవడంతో స్థానిక యాజమానులు, డ్రైవర్లు, క్లీనర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, బక్కి కిషన్, వాసర్ల జోసఫ్, అన్వర్‌పాషా, సర్వర్‌పాషా, రాంబాబు, పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం /రామగిరి:** రామగుండం ఆర్జీ 3 జి.ఎం.కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న హైదరాబాద్ మార్కెటింగ్ విభాగం జనరల్ మేనేజర్ డి.రవి ప్రసాద్ ను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి.రవి ప్రసాద్ సింగరేణి సంస్థలో సుమారు 39 సంవత్సరాలకు పైగా వివిధ ఏరియాలలోని గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఎన్నో సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్వోటుజీఎం బి.సత్యనారాయణ, ఫైనాన్స్ ఎ.జి.ఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి సి.హెచ్. వెంకటరమణ, అధికారులు కె.చంద్ర శేఖర్, పి.రాజారెడ్డి, డి.జనార్ధనరెడ్డి,రాజేంద్ర కుమార్, బి.సుదర్శనం, నాగేశ్వరరావు, షబ్బీరుద్దీన్, ఐలయ్య, రాజేశ్వరి,అధికారులు పాల్గొన్నారు.